నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం | 09 మార్చి 2025 | పేజీలు 8

జాతీయ లోక్ అదాలత్ ద్వారా..

# 32848 కేసుల పరిష్కారం



3లో

- వరుసగా ఐదోసారి ప్రథమ స్థానం సాధించిన నెల్లూరు జిల్లా
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా.యామినికి అభినందనల వెల్లువ

## మహిళల ఆర్థిక పరిపుష్టే..

# ప్రభుత్వ లక్ష్యం

కస్తూర్భ కళాక్షేత్రంగా ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

2లో



రాష్ట్ర మైనార్టీ, న్యాయ వ్యవహారాలశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఫరూక్



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :

మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించి అన్ని రంగాల్లో ముందంజ వేయాలన్నదే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మైనార్టీ, న్యాయ వ్యవహారాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్ అన్నారు. శనివారం నగరంలోని కస్తూర్భ కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులు తొలుత జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు.



## క్రీడలు మనోబలాన్ని పెంచుతాయి

మహిళా ఉద్యోగుల క్రీడా పోటీల బహుమతి ప్రదానోత్సవంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :

క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, మానసిక ఒత్తిడిని నుంచి దూరం కావడానికి సహాయ పడతాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నెల్లూరు నగరంలో ఎన్జిఓ హోమ్‌లో నిర్వహించిన మహిళా ఉద్యోగుల క్రీడా పోటీల విజేతలకు ఆమె బహుమతి ప్రదానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజమేనని, గెలవాలనే కృషితో ముందుకు సాగడంలోనే నిజమైన విజయం ఉంటుందన్నారు. క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, టీమ్ స్పిరిట్‌ను పెంచుతాయన్నారు. ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం ద్వారా విజేతలను గౌరవించడమే కాదు.. మహిళల క్రీడాస్ఫూర్తిని సన్మానించు కుంటున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ నంది మండలం భానుశ్రీ, జిల్లా ఆరోగ్యశాఖాధికారి సుజాత, ఉద్యోగుల సంఘ రాష్ట్ర నాయకులు కర్నాటి వెంకటశివారెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నారుల భద్రతకు

# పోలీస్ యంత్రాంగం అధిక ప్రాధాన్యత

- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం
- ర్యాలీలో పాల్గొన్న జిల్లా ఎస్పీ కృష్ణకాంత్



నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :

మహిళలు చిన్నారుల భద్రతకు జిల్లా పోలీస్ యంత్రాంగం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్ విభాగం తరపున మహిళా పోలీసు సిబ్బందికి, మహిళలందరికీ ఎస్పీ హృదయపూర్వక అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్, మ్యూజికల్ చైర్ తదితర పోటీలలో విజేతలైన విద్యార్థులకు, మహిళా పోలీసు సిబ్బందికి -మిగతా 3లో

# మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించింది టీడీపీనే

- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

నెల్లూరు, మేజర్‌న్యూస్ :

మహిళలకు ఆస్తి హక్కులో సమాన భాగం కల్పించింది తెలుగుదేశం పార్టీ అని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పట్టణ మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా మణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ద్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడుదన్నారు. మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. స్త్రీ లేనిదే జననం, గమనం లేదన్నారు. మహిళా సమానత్వం కోసం సాధికారత కోసం హక్కుల పరిరక్షణ కోసం ఆది నుంచి కృషి చేస్తుంది తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు.. స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కును కల్పించారని, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ద్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి మహిళలకు రుణాలు ఇప్పించి వారి ఆర్థికంగా నిలదొక్కునేందుకు కృషి చేస్తున్నారని తెలియజేశారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మహిళల కోసం పథకాల ప్రవేశపెట్టిందని, దీపం పథకం ద్వారా మహిళకు ఉచితంగా మూడు సిలిండర్లు అందజేస్తున్నామని, బడికి వెళ్లే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో 15 వేల తల్లికి వందనం పేరుతో జమ చేసేందుకు బడ్జెట్లో నిధులు -మిగతా 2లో



# మహిళల ఆర్థిక పరిపుష్టే ప్రభుత్వ లక్ష్యం



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించి అన్ని రంగాల్లో ముందంజ వేయాలన్నదే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మైనార్టీ, న్యాయ వ్యవహారాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్ అన్నారు. శనివారం ఉదయం నగరంలోని కస్తూర్బ కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ట్రైకార్ డైరెక్టర్ అనూరాధ హాజరయ్యారు. తొలుత మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సెల్ఫీబూత్‌ను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఐసీడీఎస్, డీఆర్‌డీఏ, మెప్మా, పోలీసు, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లను అతిథులు సందర్శించారు. జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్ మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి ఆకాంక్ష అని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, స్వయంగా ఎదిగేందుకు సంక్షేమ పథకాలతోపాటు సబ్సిడీపై రుణాలు, స్వయం ఉపాధి పథకాలు అందించనున్నట్లు చెప్పారు. మహిళల రాజకీయ ప్రవేశానికి శ్రీకారం చుట్టిన ఘనత దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుకే దక్కిందన్నారు. 1986-87లో మహిళలందరూ రాజకీయాల్లో రావాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ బీసీలకు 20 శాతం, మహిళలకు 9 శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళలను ప్రోత్సహించినట్లు చెప్పారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పార్లమెంటులో ఆర్టికల్ 73, 74 ప్రకారం రిజర్వేషన్లు కల్పించినట్లు చెప్పారు. రాష్ట్రంలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ, జడ్పీ చైర్మన్ ఐదెంచెల వ్యవస్థకు నాంది పలికి మహిళలకు పెద్దఎత్తున అవకాశాల కల్పించేందుకు ఎన్టీఆర్ కృషి చేశారన్నారు. మైనార్టీ ఆడబిడ్డల కోసం షాదీముబారక్‌ను తాను మంత్రిగా ఉన్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించినట్లు గుర్తు చేశారు. నేడు ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా అమలవుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో గత ఐదేళ్లు ఈ కార్యక్రమం జరగలేదని, మైనార్టీలు, బీసీలు, ఎస్టీ, ఎస్సీల కోసం మళ్లీ ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మంత్రి చెప్పారు. విద్యార్థులందరూ బడికి రావాలనే ఉద్దేశ్యంతో 2001లో మధ్యాహ్న భోజనాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారని, ఇప్పుడు ఇంటర్ విద్యార్థులకు కూడా మంత్రి నారా లోకేష్ మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. దీని ద్వారా అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కూడా పెరిగిందన్నారు. మహిళల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ.. వారి ఆర్థిక పరిపుష్టే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి చెప్పారు.

**ఓర్పు నేర్పు, సహనం మహిళల సొత్తు : ప్రశాంతిరెడ్డి**

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. ఓర్పు, నేర్పు, సహనం మహిళల సొత్తు అని, జీవితంలో ఎన్ని ఒడిదుడులు ఎదురైనా తట్టుకుని నిలబడే శక్తి ఒక్క మహిళ ఉంటుందని ఆమె అన్నారు. సృష్టికి మూలం మహిళే అన్నారు. తల్లిగా, భార్య, అక్కగా, చెల్లిగా అన్ని బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆత్మవిశ్వాసం, మంచి ఆలోచనలు, మనోధైర్యం, ఆత్మ గౌరవంతో ఏదైనా ఒక లక్ష్యాన్ని సాధించాలనే దృఢ సంకల్పం ఉంటే తప్పకుండా విజేతలుగా నిలుస్తామని చెప్పారు. ఒకసారి ప్రయత్నించి నిరాశ చెందకుండా, మళ్లీ మళ్లీ సంకల్పబలంతో ప్రయత్నిస్తే తప్పకుండా గెలిచి తీరుతామని ఆమె మహిళలను చైతన్యపరిచేలా స్ఫూర్తివంతమైన సందేశాన్నిచ్చారు. కుటుంబ వ్యవస్థను సమపాళ్లలో ముందుకు నడిపిస్తూ, ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తున్న మహిళలు అదే ఓర్పుతో అనుకున్న లక్ష్యాల వైపు పయనించాలని పిలుపునిచ్చారు. మహిళలందరూ కుటుంబ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చిన అనంతరమే సమాజంలో మన హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించారు. మహిళల అభ్యున్నతికి అన్న ఎన్టీఆర్ ఎంతో కృషిచేశారని, ఆస్తిలో హక్కు కల్పిస్తే, సీఎం చంద్రబాబు డ్వాక్రా సంఘాల ద్వారా మహిళల ఆర్థికపరిపుష్టికి కృషి చేశారన్నారు. ప్రభుత్వాలన్నీ కూడా మహిళలకు అండగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని, ప్రతిఒక్కరూ వీటిని అందిపుచ్చుకుని ఉన్నతంగా జీవించాలని ఆమె మహిళలకు పిలుపునిచ్చారు.

**చదువుతోనే సమానత్వం : అబ్దుల్ అజీజ్**

రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. సృష్టికి మూలస్తంభాలు మహిళలని, ఆ మహిళలను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తల్లి పాదాల చెంత మోక్షం లభిస్తుందని ఇస్లాం బోధిస్తున్నట్లు మహిళల ఔన్నత్యాన్ని వివరించారు. ఎన్‌టిఆర్ ఒక తండ్రిలా ఆలోచించి ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, రాజకీయంగా మహిళల్లో చైతన్యం తీసుకొచ్చేందకు స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించి జిల్లా పరిషత్, పంచాయతీ, మున్సిపల్ పాలకవర్గాల్లో మహిళలకు పెద్దపీట వేసినట్లు గుర్తు చేశారు. నేడు దేశవ్యాప్తంగా బేటీ పడావో.. బేటీ బచావో కార్యక్రమం జరుగుతుందని, ఆడబిడ్డలందరూ బాగా చదువుకోవాలని, విద్యతోనే మహిళల అభ్యున్నతి, సమానత్వం సాధ్యమని అజీజ్ అన్నారు. ఆడపిల్లలను చదివించే బాధ్యతను తల్లులు తీసుకోవాలని పిలుపునిచ్చారు.




**మహిళలకు రూ.440 కోట్లు మెగా చెక్కులు పంపిణీ..**

మహిళలకు స్వశక్తితో జీవించేందుకు మహిళా దినోత్సవం సందర్భంగా డీఆర్‌డీఏ ద్వారా 814 స్వయం సహాయక గ్రూపులకు 133 కోట్లు, 25,470 మందికి స్త్రీ నిధి రుణాలు 171.07 కోట్లు, వీఓఆర్‌ఎఫ్ లోన్లు రూ.50 లక్షలు, ఎంఎస్‌ఈ, ఎస్‌ఎంఈ లోన్లు 35 లక్షలు, మెప్మా ద్వారా 184 ఎస్‌హెచ్‌జిలకు 17.08 కోట్లు, రాపిడో బైక్‌లు, జీవనోపాధులకు, రిసోర్స్‌పర్సన్స్‌కు, లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. పరిశ్రమల శాఖ ద్వారా పీఎంఈజీపీ 10 మందికి రూ.1.02 కోట్లు, చేనేత, జౌళిశాఖ ద్వారా 23 మందికి 19.50 లక్షల ముద్ర రుణాలు, లీడ్‌బ్యాంకు ద్వారా పీఎం విశ్వకర్మ పథకం ద్వారా 41 మందికి 41 లక్షలు, నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ కింద ఏడుగురికి 1.80 కోట్లు, కిసాన్ క్రెడిట్ కార్డ్సు పశుసంవర్ధక, మత్స్యశాఖ రైతులు 456 మందికి 3 కోట్లు, పీఎం సూర్యఘర్ పథకం ద్వారా 104 మందికి 1.95 కోట్లు, 5027 మందికి ముద్రా రుణాల కింద 67 కోట్లు, సుకన్య సమృద్ధియోజన కింద 925 మందికి పాస్‌బుక్‌లు, అంధులకు ఆర్థిక అసరాస్యత పుస్తకాలు ఐదుగురికి అందజేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ, మెప్మా, ఐసీడీఎస్ పిడిలు నాగరాజకుమారి, రాధమ్మ, సుశీల, డీఎంఅండ్‌హెచ్‌వో సుజాత, పరిశ్రమల జీఎం మారుతీప్రసాద్, లీడ్‌బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్‌కుమార్, హ్యాండ్లూమ్స్ ఏడీ వరప్రసాద్, ట్రైకార్ డైరెక్టర్ అనూరాధ, పలువురు జిల్లా అధికారులు, మెప్మా, డీఆర్‌డీఏ పొదుపు మహిళలు పాల్గొన్నారు.

# మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించింది టీడీపీనే




(మొదటి పేజీ తరువాయి)

కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ఎంతో కృషి చేస్తుందని తెలియజేశారు. గతంలో ఎన్టీఆర్ పెన్షన్ల రూపంలో వితంతువులకు మహిళలకు 70 రూపాయలు పెన్షన్ అందజేస్తే నేడు అదే పెన్షన్ 4వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వాన్ని, అదేవిధంగా గతంలో ఒంటరి మహిళ పెన్షన్లు పంపిణీ చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మహిళా దినోత్సవ సందర్భంగా రాష్ట్రంలోని బీసీ, ఈడబ్ల్యూఎస్ కాపు సామాజిక వర్గానికి చెందిన మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించి ఉచితంగా కుట్టు మిషన్ అందజేయాలని నిర్ణయించిందని, గతంలో తాము కూడా మహిళల కోసం కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి కుట్టు శిక్షణ నేర్పించి, సుమారు 300 మంది మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేశామని గుర్తు చేశారు. ముందుగా పురపాలక సంఘంలో డ్వాక్రా గ్రూపులకు సంబంధించిన మహిళలు ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించి, వారి వ్యాపారం అభివృద్ధికి ఎప్పటికీ తన సహాయ సహకారాలు అందజేస్తామని డ్వాక్రా గ్రూప్ సభ్యులకు భరోసా ఇచ్చారు. కందుకూరు పట్టణంలోని 279 స్వయం సహాయక సంఘాల గ్రూపుల సభ్యులకు సంబంధించి 15.2 కోట్ల చెక్కులను కందుకూరు మండలంలోని గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 45 స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన 5.26 కోట్ల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. మున్సిపల్ కార్యాలయంలో సేవలందిస్తున్న మహిళలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శాలువాతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అనూష, సేర్ప్ ఏరియా కోఆర్డినేటర్ సింహాద్రి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, ముచ్చు శ్రీనివాసరావు, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, మురారి శెట్టి సుధీర్, చుండూరి శ్రీను, డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు



బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ : బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని ఇసుక పాలెం, వవ్వేరు గ్రామలలో ఉన్న రైతు సేవ కేంద్రాలను నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని కొనుగోలు విధానం గురించి అక్కడ సిబ్బందితోమాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రైతులను ఉద్దేశించి జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. షెడ్యూలింగ్ ఇచ్చిన రైతులకు గోనె సంచులు, హమాలీ, రవాణా ఖర్చులను కూడా ప్రభుత్వం ఇస్తుందని తెలి పారు. ధాన్యాన్ని అమ్మిన 24 గంటల నుంచి 48 గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్మును ప్రభుత్వం జమ చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ధాన్యం అమ్మడానికి అన్ని రకాల సదుపాయాలు కల్పించిందని, అందరూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఇందుకూరుపేట మండలం తహసిల్దార్ అంబటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో శ్రీహరి, మండల వ్యవసా య శాఖ అధికారి సురేందర్ రెడ్డి, సివిల్ సప్లయ్ డీఎం, డీఎస్‌ఓ, బుచ్చిరెడ్డిపాలెం, వవ్వేరు కో-ఆపరేటివ్ సొసైటీల సీఈఓలు, స్థానిక గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ద్వారా 32848 కేసుల పరిష్కారం

- వరుసగా ఐదోసారి ప్రథమ స్థానం సాధించిన నెల్లూరు జిల్లా
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా.యామినికి అభినందనల వెల్లువ



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా జరిగిన జాతీయలోక్ అదాలత్‌లో భాగంగా నెల్లూరు జిల్లా వ్యాప్తంగా జరిగిన కార్యక్రమంలో కేసుల పరిష్కారంలో వరుసగా 5వ సారి నెల్లూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రథమ స్థానం రావడం పట్ల ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ యామినిని సహచర న్యాయమూర్తులు, న్యాయవాదులు అభినందనలతో ముంచెత్తారు. జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్ కార్యక్రమాల పట్ల శ్రద్ధతో కేసులను పరిష్కరిస్తున్నట్లు న్యాయవాదులు, కక్షిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. కేసుల పరిష్కారంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం నిలిచేందుకు సహచర న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీస్ శాఖ, ఇన్సూరెన్స్ కంపెనీలు, కోర్టు సిబ్బంది, లోక్ అదాలత్ సిబ్బంది పూర్తిస్థాయిలో సహకారం ఇచ్చినందువల్లే సాధ్యపడిందని న్యాయమూర్తి యామిని పేర్కొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి యామిని సహచర న్యాయమూర్తులకు, మహిళా న్యాయవాదులకు కోర్టు సిబ్బందికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

### లోక్ అదాలత్ ద్వారా 32848 కేసుల పరిష్కారం..

శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 32848 కేసులు పరిష్కారమయ్యాయి. నెల్లూరు నగరంలో న్యాయమూర్తులు ఫ్యామిలీ కోర్టు జడ్జి కెవి నాగ పవన్, ఒకటవ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.శ్రీనివాస్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి, రెండవ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ శారద రెడ్డి, మొబైల్ మెజిస్ట్రేట్ యన్.లావణ్య ఆధ్వర్యంలో న్యాయమూర్తి బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ బెంచీల ద్వారా కేసులు పరిష్కారమయ్యాయి. ఇందులో 198 సివిల్, 28,909 క్రిమినల్, 132 ప్రి లిటిగేషన్ కేసులున్నాయి. న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి నేతృత్వంలో కార్యక్రమం జరిగింది. లోక్ అదాలత్ పరిష్కారాల పట్ల కక్షిదారులు, న్యాయవాదులు పూర్తి స్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు. గూడూరు, సూళ్లూరుపేట, కోటలో నాయుడుపేట, వెంకటగిరి, కోవూరు, ఆత్మకూరు, ఉదయగిరి, కావలిలో పలు కేసులు రాజీ మార్గంలో పరిష్కారమయ్యాయి.

## మహిళలు, చిన్నారుల భద్రతకు
# పోలీస్ యంత్రాంగం అధిక ప్రాధాన్యత





(మొదటి పేజీ తరువాయి)

ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు. అనంతరం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నుండి కేవీఆర్ పెట్రోల్ బంక్ వరకు ర్యాలీ నిర్వహించారు. మహిళా లోకం యొక్క గొప్పతనం గురించి తెలిపి, లింగ వివక్షత లేని సమ సమాజాన్ని నిర్మించుటకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. మహిళా ఉద్యోగి కష్టం వెలకట్టలేనిది.. ఇంట్లోనూ.. విధి నిర్వహణలోనూ సమర్ధవంతంగా పని చేస్తున్నారన్నారు. ఇంటికీ ఇల్లాలే వెలుగు అని, ఆమె మొదటి గురువు.. మంచి నడవడిక నేర్పించుటకు వారే పునాదన్నారు. బహుముఖ పాత్రలు పోషిస్తూ, మహిళలు చేస్తున్న సేవ సదా అభినందనీయమన్నారు. జిల్లా పోలీస్ శాఖ అందించే పోలీస్ సేవలను జిల్లా మహిళలందరు సద్వినియోగం చేసుకోవాలని, మహిళల భద్రత కోసం జిల్లా పోలీసులు 24×7 ఎల్లప్పుడు అందుబాటులో ఉంటున్నామన్నారు. ఉత్తమ నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాక్షించారు. కుటుంబ భారాన్ని మోస్తూ మహిళ సర్వం త్యాగం చేస్తుందన్నారు. ఎవరికి వారే సొంతంగా రక్షించుకునే సామర్ధ్యం పెంచుకోవాలన్నారు. వారోత్సవాలలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యాసరచన, డిబేట్, పెయింటింగ్, చిత్రలేఖనం, ఓపెన్ హౌస్ వంటి కార్యక్రమాలు నిర్వహించి మహిళా చట్టాలు కార్యక్రమాలలో విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మునిరాజ, నగర డిఎస్పీ సింధుప్రియ, రూరల్ డీఎస్పీ గట్టమనేని శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ చంద్రమోహన్, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుబ్బారావు, హరిబాబు, ఎస్‌బీ సీఐలు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు రెడ్డి, కళాశాల, పాఠశాల విద్యార్థులు, మహిళా పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలను పరిష్కరించాలి : సీపీఎం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో సౌత్ మోపూర్ గ్రామంలో ప్రజా చైతన్య యాత్రల పర్యటనలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులకు సంబంధించిన పంట కాలవను పరిశీలించి, అనంతరం గ్రామస్తులకు అవసరమైన విద్యుత్ లైన్‌మాన్ సమస్యను సౌత్ మోపూర్‌లోని విద్యుత్ ఏఈ కుమార్‌ని కలిసి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, సీపీఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి పుడిపర్తి జనార్దన్‌లు మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ మండలంలో అనేక స్థానిక సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని, ప్రధానంగా పొట్టేపాలెం, ములుమూడి కలుజులపై హైలెవెల్ వంతెనల ఏర్పాటు, దేవరపాలెంలో రాళ్ళరేవు వద్ద నెల్లూరు కాలవపై స్మశానానికి వెళ్లేందుకు వంతెన నిర్మించాలని, మొగళ్ళ పాలెంలో క్రికెట్ ఇండోర్ స్టేడియాన్ని వెంటనే అందుబాటులోకి తేవాలని, పర్యటనలు చేసి దీనిపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొనిపోతామని, పరిష్కారం కోసం ధర్నాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం నెల్లూరు మండల కమిటీ సభ్యులు ఎంవీ రమణ, ఎగ్గోలు భాస్కర్, గుంటి నాగరాజు, బాలు ఆదిశేషయ్య, పర్చూరు ప్రభాకర్, శ్రీపతి వెంకయ్య, శ్రీపతి దయాకర్ రావు, కే శ్రీనివాసులు, పేరత్తూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముళ్లచెట్ల తొలగింపు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని మాసాయిపేట గ్రామ సమీపంలో గల మలుపు వద్ద రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన ముళ్ల చెట్లను శనివారం ఎక్స్కవేటర్ సహాయంతో తొలగించారు. ఆ ప్రాంతంలో ప్రమాదాలు అధికంగా చోటుచేసుకొని పలువురు మృత్యువాత పడగా, మరికొందరు క్షతగాత్రులయ్యారు. దీంతో ఎమెల్యే కాకర్ల సురేష్ రోడ్లకిరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేపట్టి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న, టీడీపీ నాయకులు పర్యవేక్షణలో ఎక్స్కవేటర్ సహాయంతో రోడ్డుకిరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేపట్టారు. అలాగే గ్రామాలకు వెళ్లే రహదారుల్లో సైతం జంగిల్ క్లియరెన్స్ చేపట్టి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొజా నరసింహులు, నల్లిపోగు నరసింహా, తుమ్మల కిరణ్, శివకృష్ణ, గెట్టిబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మంత్రి ఆనం ఆదేశాలతో..
# మురికినీటి సమస్యను పరిష్కారం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్పేటలోని దర్గా సమీపంలో మహల్ వద్ద గత కొన్ని రోజుల నుండి మురికి నీరు రోడ్డుపై చేరి ఆ ప్రాంతవాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ మేరకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి ఆ ప్రాంతవా సులు తీసుకెళ్లడంతో స్పందించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మండల అధికారులకు సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఎంపీడీవో ప్రసన్నకుమారి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు రమేష్, కార్యదర్శి షరీఫ్, దర్గా ఈవో మహమ్మద్ హుస్సేన్‌తో ఆ ప్రాంతవాలఃసులతో చర్చించి మురుగునీరు గతంలో ఉన్న డ్రైనేజీ కాలువ ద్వారా వెళ్లే విధంగా చర్యలు చేపట్టారు. అలాగే మరికొన్ని ఇళ్ల మురికి నీటిని మరొక కాలువకు కనెక్షన్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టారు. మంత్రి ఆనం ఆదేశాలతో మురుగునీరు సమస్య పరిష్కరించడంతో ఆ ప్రాంతవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**బోగోలు, మేజర్‌న్యూస్ :** ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ చిగురుపాటి లక్ష్మీనారాయణ సహకారంతో దాతలు శైలజా రాణి, భవినేని అరుణ సహాయ సహకారాలతో బోగోలు మండల పరిధిలోని జువ్వలదిన్నె సీఆర్ పాలెం ప్రభుత్వ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని శనివారం పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా సనాతన ఫౌండేషన్ అధ్యక్షులు బొద్దుకూరి నారా యణరావు మాట్లాడుతూ.. పాఠశాల విద్యతోనే నైతిక విలువలు పది మంది కి సహాయ సహకారాలు చేసే గుణాన్ని అలవరచుకుని, కష్టపడి ఇష్టపడి పరీక్షలు రాసి జీవితంలో ఉన్నతస్థాయికి రావాలన్నారు. పుట్టిన ఊరుని.. సహాయం చేసిన వ్యక్తులను మరిచిపోకుండా పది మందికి సహాయం చేసే గుణం అలవర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, పౌండేషన్ సభ్యులు బలిచాట్ల శ్రీకర్, మర్లపాటి లక్ష్మీప్రసాద్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పొదలకూరు గ్రామంలోని గోసు శ్యామలమ్మని మాజీ సర్పంచ్ గత 30 ఏళ్లుగా ఆధ్యాత్మికంగా పులిశేషమ్మ రామ మందిరంలో సేవ చేస్తున్నారు. అలాగే గంగమ్మ గుడిలో 6 ఏళ్లుగా ఆధ్యాత్మికంగా కండే పద్మమ్మ సేవ చేస్తున్నారు. వీరందరినీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పొదలకూరు ఆర్యవైశ్య సంఘం నాయకులు, అమర్తలూరు చెంచయ్య, పిన్నెల ప్రభాకర్, కొప్పురావూరి మణిస్వామి, అకులూరు విజయ, చిట్లూరీ సుబ్రహ్మణ్య స్వామి, ఫైడా కామేష్, గుణ్ణం మీరా మధు పాల్గొన్నారు.

## నేడు 2025 మంది విద్యార్థులతో..

# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌కు జానపద నృత్య ప్రదర్శన

- జానపదానికి నీరాజనం
- డాన్స్ మాస్టర్ నారాయణమూర్తి వెల్లడి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులతో 2025 మందితో ఆదివారం మధ్యాహ్నం ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కోసం జానపద నృత్య ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు డాన్స్ మాస్టర్ నారాయణమూర్తి తెలిపారు. శనివారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2025 మందితో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో చోటు సంపాదించుట కొరకు జానపద నృత్య ప్రదర్శన నిర్వహణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులు స్థానం సాధించుట కొరకు, ఇతర ప్రపంచ రికార్డులు పొందుట కొరకు అందరి విద్యార్థులతో ఏకకాలంలో ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. గీతాంజలి మాట్లాడుతూ.. జానపదం అన్ని కలల్లోకి పురాతనమైనది కావడంతో ప్రజలు ఈ జానపద కళలను రోజు రోజుకి మరిచిపోతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, శ్రేయ గ్రూప్ అధినేత అగస్టీన్, డిఇఓ బాలాజీ రావు, వెంకట నరసింహారావు, గీతాంజలి సహాయకారాలు అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలందరూ పాల్గొని చిన్నారుల నృత్య ప్రదర్శనను తిలకించి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



- కోలాటమాడిన వీర మహిళలు
- అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలి
- జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నేటి పోటీ ప్రపంచంలో మహిళలు ప్రతి రంగంలోనూ ముందుకు సాగాలని జనసేన పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు నూనె మల్లికార్జున యాదవ్ ఆకాంక్షించారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు గోమతి నగర్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదట మహిళల అభివృద్ధి అభ్యున్నతి ఆర్థిక సామాజిక రాజకీయంగా మెరుగుపడితే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. జనసేనలోని వీర మహిళలు నిరంతరం ప్రజాసేవ చేస్తూ మహిళా సమస్యలపై స్పందిస్తున్న తీరు అభినందనీయమన్నారు. ఎక్కడ మహిళలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు కొలువు తీరుతారన్న మాట సత్యమన్నారు. నేడు మహిళలు అనేక రంగాలలో పురుషులతో పోటీ పడుతూ ముందుకు సాగుతున్న తీరు వారి సమర్థతకు ప్రతీక అన్నారు. ఎందరో ఆదర్శ మహిళలను భారతదేశం అందించిందన్నారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గురుకుల కిషోర్ కృష్ణారెడ్డి శేఖర్‌రెడ్డి రవికుమార్ జమీర్ వీర మహిళలు గురుకుల విజయలక్ష్మి, రాధమ్మ కస్తూరమ్మ, నందిని, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన, అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జరిగిన వేడుకల్లో జనసేన పార్టీ కార్యాలయంలో ప్రత్యేకంగా మహిళలు కోలాట ప్రదర్శన నిర్వహించారు.

# ఘనంగా నెల్లూరు అపోలో హాస్పిటల్ 10వ వార్షికోత్సవం

- వార్షికోత్సవం సందర్భంగా వాకథాన్ నిర్వహణ
- చికిత్స కంటే నివారణ మేలు అనే నినాదంతో సాగిన వాకథాన్
- వాకథాన్‌ను ప్రారంభించిన అపోలో హాస్పిటల్స్ సీఈఓ నవీన్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటయ్యి పదేళ్లు పూర్తి చేసుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందని, ఈ పదేళ్ల ప్రస్థానంలో ఎంతో మంది ఆరోగ్యకరమైన జీవితాలను పొందడం మరింత సంతోషంగా ఉందని అపోలో హాస్పిటల్స్ సిఈఓ నవీన్ వెల్లడించారు. శనివారం నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వాకథాన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. నెల్లూరు అపోలో హాస్పిటల్ డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, యూనిట్ హెడ్ బాలరాజు ఆధ్వర్యంలో 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 'చికిత్స కంటే నివారణ మేలు' అనే నినాదంతో నగరంలో వాకథాన్ కార్యక్రమం జరిగింది. విఆర్సీ నుండి తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని అపోలో హాస్పిటల్స్ సిఈఓ నవీన్ జెండా ఊపి ప్రారంభించారు. విఆర్సీ నుండి ప్రారంభమైన ఈ వాకథాన్ రామలింగాపురం మీదుగా చిల్డ్రన్స్ పార్కు వరకూ సాగింది. ఈ వాకథాన్‌లో అపోలో హాస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఈఓ నవీన్ మాట్లాడుతూ అపోలో హాస్పిటల్స్ నెల్లూరులో ప్రారంభమై 10 ఏళ్లు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ పదేళ్ల ప్రస్థానంలో వైద్యపరంగా ఎన్నో విజయాలను సాధించామని, వేల మంది రోగులు తిరిగి ఆరోగ్యవంతులుగా మారి నూతన జీవితాన్ని గడుపుతున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు నూతన సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని, నూతన వైద్య పరికరాలను ఎప్పటికప్పుడు అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. మెట్రో సిటీల్లోని కార్పొరేట్ వైద్యశాలలకు ధీటుగా నెల్లూరులో అపోలో హాస్పిటల్‌ను తీర్చిదిద్దామని, వైద్య సేవలను కూడా అందుబాటులో ఉంచామని నవీన్ తెలియజేశారు. నెల్లూరులో అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌ను 2015 మార్చి 8వ తేదీనా ప్రారంభించారు. అప్పటికీ అపోలో సంస్థలో అది 50వ హాస్పిటల్. ఈ హాస్పిటల్లో నిరంతరం 850 మంది సిబ్బంది పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణపట్నం పోర్టులో మహిళా దినోత్సవం




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం పోర్టులో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. దాదాపు 300 మంది మహిళలు, పాఠశాల విద్యార్థులు హాజరు కావడం జరిగింది. సీఈఓ జగదీష్ పటేల్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కెఎఫ్‌పిసిఎల్‌కు ప్యాకేజ్డ్ సుగంధ ద్రవ్యాల సరఫరా కోసం పూజ్య శ్రీస్త్రీ మహిళా గ్రూప్ అధ్యక్షురాలు శ్రీమతి కుమార్‌కు రూ.5 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ సాధారణ సర్వ సభ్య సమావేశం వాయిదా

**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లుగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ శనివారం తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ శాఖల మహిళా అధికారుల ఆధ్వర్యంలో జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మను ఘనంగా సన్మానించారు. జడ్పీ సీఈవో విద్యారమ, డ్వామా పిడి గంగాభవాని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకట లక్ష్మమ్మ, బీసీ కార్పొరేషన్ ఈడి నిర్మలాదేవి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పరిమళ, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి శోభారాణిలు పాల్గొన్నారు.

## జెకె రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ప్రసన్న



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** సీనియర్ నాయకులు జె.కే రెడ్డిని నెల్లూరులోని ఆయననివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జెకె రెడ్డి ఆరోగ్య పరిస్థితినిఅడిగి తెలుసుకున్న మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధినల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జొన్నవాడ దేవస్థానం చైర్మన్, ఇందుకూరుపేట మండల పార్టీ అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర డిఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్, వైస్సార్సీపీ నాయకులు బట్టేపాటి నరేంద్రరెడ్డి, షేక్ షబ్బీర్ పాల్గొన్నారు.

## తిరుమలరావును పరామర్శించిన ప్రసన్న



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం, కొరుటూరు గ్రామానికి చెందిన వైస్సార్సీపీ సీనియర్ నాయకులు వెలుగు తిరుమలరావుకి ఇటీవల కాలంలో క్యాన్సర్ వ్యాధి సోకడంతో చికిత్స అనంతరం వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటూ ఉండడంతో మాజీ మంత్రి, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డివెళ్లి ఆయనను పరామర్శించివారికుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జొన్నవాడ దేవస్థానం చైర్మన్, ఇందుకూరుపేట మండల పార్టీ అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర డిఎల్‌డిఏ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్, వైస్సార్సీపీ నాయకులు బట్టేపాటి నరేంద్ర రెడ్డి, షేక్ షబ్బీర్,గ్రామ సర్పంచ్ పామంజి శ్రీనివాసులు, ఎంపీటీసీ స్వర్ణ శ్రీనివాసులురెడ్డి, తులసీరామ్, గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- ప్రతి మహిళ విద్యావంతురాలు కావాలి
- హాజరైన ఎమ్మెల్యే సతీమణి ఇంటూరి సౌజన్య
- టీడీపీ కార్యాలయంలో మహిళా దినోత్సవ కార్యక్రమం




**కందుకూరు, మేజర్‌న్యూస్ :** కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య పాల్గొన్నారు. ఇంటూరి సౌజన్య మాట్లాడుతూ.. ముందుగా అందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ప్రతి మహిళా విద్యావంతురాలై ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకురాగలమని ఆడపిల్లలకు చదువు ఎంతో అవసరమని తల్లి దండ్రులు ఆడ మగ అనే తేడా లేకుండా పిల్లలందరినీ సమానంగా చదివించాలన్నారు. మహిళల శక్తి సామర్థ్యాలను వారి కుటుంబ అభివృద్ధికే కాకుండా సమాజానికి ఉపయోగపడేలా మహిళలకు ముందు రావాలన్నారు. నేడు పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ప్రతి మహిళ వివిధ రంగాల్లో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకొని ముందుళ్లాలని సౌజన్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, పువ్వాడ మౌనిక బత్తిన ఆదెమ్మ, మీనా, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైయస్ జగన్ దిష్టిబొమ్మ దహనం చేసిన వారిపై..

# చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జనసేన నేతలు ఈనెల 5వ తేదీన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం నెల్లూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఈ ఘటన పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిఐని కోరారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి, సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం పై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. సోషల్ మీడియాలో చిన్న చిన్న పోస్టులు పెట్టిన కారణంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి వారిపై కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. మాజీ సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తుంటే పోలీసులు చోద్యం చూస్తూ తూతూ మంత్రంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఈ ఘటనపై ఇప్పటికైనా పోలీసులు చర్యలు తీసుకుంటారని విశ్వాసం వ్యక్తం చేసి ఫిర్యాదు చేశామని తెలిపారు. 2019 ఎన్నికల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రెండు చోట్ల పోటీ చేసి ఒక్క చోట కూడా డిపాజిట్ కూడా దక్కించుకోకుండా దారుణంగా ఓడిపోయిన

### పోలీసులకు ఫిర్యాదు

చరిత్ర పవన్ కళ్యాణ్ దని అన్నారు. 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని తెలుగుదేశం పార్టీ కాళ్ల దగ్గర తాకట్టుపెట్టి 21 సీట్లు తీసుకున్నారని ఎద్దేవా చేశారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో 151 యొక్క స్థానాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలిచి జగన్మోహన్ రెడ్డి చరిత్ర సృష్టించారని అన్నారు. తమ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడేటప్పుడు వారి స్థాయి తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జగన్మోహన్ రెడ్డి గారిని గుండెల్లో పెట్టి చూసుకుంటారని అన్నారు. కూటమి నేతలు ఇలాంటి చర్యలు కొనసాగిస్తే వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి అన్నారు. రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా యువతను అంతా ఏకం చేసి జిల్లాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్డగా మారుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత రెడ్డి, వైసిపి ఆర్యవైశ్య విభాగం నాయకులు చీరల కిషన్ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సైదాపురం మండలం నందు ఏపీఎం చంద్రశేఖర్ మహిళల గౌరవ సభ నిర్వహించారు. మహిళలను గౌరవిస్తూ వారికి ఒక ప్రత్యేకమైన దినం కేటాయించి ప్రపంచవ్యాప్తంగా వారి యొక్క విశిష్టతను తెలియజేయడం చాలా గొప్పవిషయం. 2025 సంవత్సరంలో ముఖ్యంగా మహిళల పట్ల సమాజంలో ఇంకనూ ఉన్న లింగ వివక్షత ఆర్థిక సామాజిక రాజకీయ అసమానతలను, అలాగే మహిళలు వారి వృత్తి పరమైన జీవితాలలో ఎదుర్కొంటున్న వ్యవస్థగత ఆటంకాలను, పక్షపావేలను రూపు మాపే సంకల్పవేలకు అందరం అడుగులు ముందుకు వేయాలి, వెలుగు సంస్థ పూర్తిగా మహిళచే, మహిళ కొరకు నిర్వహించడం జరుగుతుంది. కనుక వారికి పెద్ద పీట వేస్తూ మండల స్థాయిలో, గ్రామస్థాయిలో పనిచేయుచున్న సీసీలకు వివోఏలకు వారు విధి నిర్వహణలో సాధించిన ప్రగతిని పురస్కరించుకొని, అలాగే వారికి ఆటవిడుపుగా అంతాక్షరి మ్యూజికల్చేర్స్, లెమన్ అండ్ స్పూన్, టగ్ ఆఫ్ వాక్, సాంప్రదాయక వంటలు పోటీలు నిర్వహించి విజయవంతంగా నిలిచిన వారిని బహుమతులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సుబ్బమ్మ, బ్యాంక్ లింకేజీ ఏఎంఎం శైలజ, సీసీలు శ్రీదేవి జయంతి, సుమతి, జయమ్మ, మాధవి, నరసింహులు, అకౌంటెంట్ భాగ్యమ్మ, ఎఫ్‌పిఓ సిసిలు నారాయణ, అండ్ బక్కయ్య, వివోఏలు పాల్గొన్నారు.

## దేవస్థానంలోని సిబ్బందికి దుస్తులు స్వీట్లు పంపిణీ



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడలో వెలసియున్న ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానంలో మహిళా దినోత్సవం సందర్భంగా దేవస్థానం నందు పనిచేయుచున్న మహిళా సిబ్బందికి శనివారం చీరలు పంపిణీ చేయడం జరిగింది. వెంకటగిరి వాస్తవ్యులు జి ఉదయ్‌కుమార్ దేవి దంపతులు సిబ్బందిని శాలువతో సత్కరించి యూనిఫామ్ దుస్తులు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. దేవస్థాన సహా కమిషనర్, కార్యనిర్వహణ అధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి ఉభయకర్తకు శ్రీవార్ల శేష వస్త్రములు, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం పిడతా పోలూరు గ్రామపంచాయతీ జంగాల కండ్రిగ గిరిజన కాలనీ ప్రాంతంలో గిరిజన మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం జరిగింది. పార్టీ ఆదేశాల మేరకు ఆ పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ బాబు, వీర మహిళ భవాని నాయుడు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు వీర మహిళా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వీర మహిళ మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని అన్నారు. అదే విధంగా విద్యలో కూడా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం నిలబెట్టిన వేమిరెడ్డి కుటుంబం

- 9సం"లు ఈదురు వర్షిత్ సేఫ్



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం, నరసాపురం గ్రామానికి చెందిన మదు అనే వ్యక్తికి ఇద్దరు మగ పిల్లలు. ఒక కొడుకు కరోనా సమయంలో లివర్ దెబ్బతిని చనిపోయాడు. రెండు సంవత్సరాల తరువాత చిన్న కుమారునికి అదే లివర్ వ్యాధి సోకింది. వారి పరిస్థితి రెక్కాడితేగానీదొక్కాడదు.అటు వంటి పరిస్థితుల్లో అర్జున్ రెడ్డిదగ్గరకు జనసేన నాయకుడు హరి కుమార్ రెడ్డి తీసుకుని రాగాఆయన అన్నీ నేను చూసుకుంటాను భయపడకండి అని చెప్పి అపోలో ఆస్పత్రిలో చేర్చి ఆన్లైన్ క్రౌడ్ ఫండింగ్ ద్వారా కొంత కలెక్ట్ చేయించి తాను పెద్ద మొత్తంలో డొనేట్ చేసి, ఎల్ఓసి ద్వారా నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిచే ఒక్కరోజులోనే సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 10 లక్షల ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఫిబ్రవరి 26వ తేదీన ఆపరేషన్ సక్సెస్‌గా జరిగింది. ఇప్పుడు బాబు పూర్తి ఆరోగ్యంగా వున్నాడు. ఈ మహత్తర కార్యక్రమానికి నడుం కట్టి ప్రాణాన్ని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డికి ఈదూరు మదు కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

# ముస్లిం లీగ్ పార్టీ ప్రజల సమస్యలపై పోరాటానికి సిద్ధం

**నెల్లూరు జిల్లా ముస్లిం లీగ్ పార్టీ అధ్యక్షుడు షఫీ వెల్లడి**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ముస్లిం లీగ్ పార్టీ ప్రజల సమస్యలపై పోరాటానికి అవతరించిన పార్టీని నెల్లూరు జిల్లా ముస్లిం లీగ్ పార్టీ అధ్యక్షుడు షేక్ షఫీ అహ్మద్ తెలిపారు. శనివారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ముస్లిం లీగ్ పార్టీ ముస్లింలకే కాదని, బడుగు బలహీన వర్గాల కోసమని పేర్కొన్నారు. భారత స్వాతంత్రపోరాటంలో ముస్లీం లీగ్ పార్టీ పెద్ద ఎత్తున పాల్గొన్నదని చెప్పారు. కేరళ, పశ్చిమ బెంగాల్‌లో గణనీయంగా, ముస్లీం జనాభా ఉన్నారని ముస్లీంల తరపున రాజకీయ పార్టీగా ముస్లీం లీగ్ పార్టీ నాయకత్వం వహించినట్లు తెలిపారు. దేశ చరిత్రలో ముస్లీం లీగ్ పార్టీ ఒక చరిత్ర భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత రాజకీయలలో ముస్లీం లీగ్ పార్టీ పెద్ద భూమిక పోషించినట్టు పేర్కొన్నారు. నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని ముస్లీం లీగ్ పార్టీ తరపున ఎంపీ రాజ్యసభకు పంపడం దేశ చరిత్రలోనే సువర్ణక్షారాలతో లిఖించబడినదన్నారు. పీడీత పేద ప్రజల పార్టీ నేడు కేరళ రాష్ట్రంలో ముగ్గురు ఎంపీలు, 15 ఎమ్మెల్యేలు కలిగిన లౌకికవాదా పార్టీ అన్నారు. నెల్లూరు జిల్లాలో ముస్లీం లీగ్ పార్టీని బలోపేతంగా తీర్చిదిద్దటానికి జిల్లాలో ఎక్కడ సమస్య ఉంటే అక్కడ ముస్లీం లీగ్ పార్టీ ఉంటుందని చెప్పారు. తనకు పదవి అప్పగించిన రాష్ట్ర ముస్లిం లిగ్ పార్టీ అధ్యక్షుడు బషీర్ అహ్మద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కొమ్మలపాటి శేషయ్య, పి షబీర్ ఖాన్, జుబేర్, మస్తానయ్య, అలీ, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అవగాహన



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** గొలగముడి గ్రామంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు పంటను నమోదు చేసుకుని, కేవైసీ పూర్తిచేసుకోవాలి. పంట కోత సమయాన్ని గ్రామ వ్యవసాయ సహాయకులు నిర్ణయించి కూపన్ జారీ చేస్తారు. గ్రేడ్–ఏ ధాన్యం (850 కేజీలు)కు రూ. 19,720 మద్దతు ధర ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే డబ్బు ఖాతాలో జమ, 17శాతం కంటే ఎక్కువ తేమ ఉంటే అదనపు తూకం విధానం అమలు, గోతాలు, రవాణా, ఎత్తుడు కూలీ ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుంది. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ మద్దతు ధరను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి హరి కరుణాకర్ రెడ్డి, రైతు సంఘాల నాయకులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# సీపీఎం ప్రజా చైతన్య యాత్ర




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలో 53వ డివిజన్ వెంకటేశ్వరపురం నుండి శనివారం ఉదయం సీపీఎం ప్రజా చైతన్య యాత్ర ప్రారంభమైంది. సీపీఎం చేపట్టిన యాత్రకు అపూర్వ స్పందన వచ్చింది అని సిపిఎం నాయకులు తెలిపారు. సామాన్య మధ్య తరగతి ప్రజలను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలిసిన సిపిఎం నాయకులు, చిన్న చిన్న సమస్యలు సైతం పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు అంటున్నారని సీపీఎం నాయకులు తెలిపారు. వెంకటేశ్వరపురంలో ప్రభుత్వ బ్యాంకు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. అన్ని ఇళ్లకు రిజిస్ట్రేషన్ పట్టాలు కూడా ఇవ్వాలి అని డిమాండ్ చేసిన స్థానికులు, కొళాయిల్లో మురికి నీరు వస్తుందని పారిశుద్యం, దోమలు, వీధిలైట్లు సమస్యలతో అల్లాడుతున్నామని ప్రజలు తెలిపినట్లు సిపిఎం నాయకులు చెప్పారు. వాడిన కరెంటు బిల్లు కన్నా అదనపు చార్జీల భారం తీవ్రంగా మోపుతూ పబ్బం గడుపుకునేందుకు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత భారాలు మోపుతున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం పై అధికారులు చిత్తశుద్ధితో దృష్టి సారించాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్, నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నెల్లూరు నగర కార్యదర్శివర్గ సభ్యులు షేక్. మస్తాన్ బీ తదితరులు పాల్గొన్నారు.

# పర్వీన్ పార్థివదేహానికి నివాళి : ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు 42వ డివిజన్ మెక్లిన్స్ రోడ్డులో వైఎస్ఆర్సిపి నాయకులు హంజా హుస్సేని సోదరి పర్వీన్ అనారోగ్య కారణంగా మృతి చెందడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శనివారం పర్వీన్ పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చంద్రశేఖర్ రెడ్డి భగవంతుని ప్రార్థించారు. పర్వీన్ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం అక్కడికి విచ్చేసిన స్థానిక వైసీపీ నాయకులతో చంద్రశేఖర్ రెడ్డి అందరితో పేరు పేరున మాట్లాడారు.

# మహిళాభ్యుదయానికి స్ఫూర్తిదాయకం మహిళాదినోత్సవం




- అన్నిరంగాల్లో రాణించాలి మహిళాలోకం
- మహిళాచైతన్యం ఆవశ్యకం
- సిడిపివో సునీలత

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మహిళాభ్యుదయానికి అంతర్జాతీయ మహిళాదినోత్సవం అత్యంత స్ఫూర్తిదాయకమని, ప్రభుత్వ పథకాలు, ప్రోత్సాహకాలతో అన్ని రంగాల్లో మహిళలు రానించాలని, మహిళల్లో మరింతచైతన్యం అవసరమని ఆత్మకూరు స్త్రీ,శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరులోని ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపివో సునీలత ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయమహిళాదినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా, కోలాహలంగా పండుగ వాతావరణంలో పెద్దఎత్తున నిర్వహించారు. ఆత్మకూరు ప్రాజెక్టు పరిధిలోని ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలకు వివిద రకాల ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు సిడిపివో సునీలత చేతులమీదుగా బహుమతీప్రధానం గావించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభకు అధ్యక్షత వహించిన సిడిపివో సునీలత ప్రసంగిస్తూ సమాజంలో గతంలో ఉన్న మూఢనమ్మకాలు, చాదస్తాలు అత్యధికశాతం తగ్గిపోయి మహిళలు విద్యపట్ల ప్రత్యేక దృష్టి సారించి ప్రతిభావంతులుగా మారుతూ రాణిస్తున్నారని, అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా ప్రతిభాపాఠవాలు చూపిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం బాలికావిద్యను ప్రోత్సహిస్తుందని, అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం, పూర్వప్రాథమిక విద్య అందిస్తున్నామని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటున్నామని, విద్యార్థినిలు, ఉద్యోగినిలు, వయోజనమహిళలు, వృద్ధమహిళలకు విద్య, వైద్యం, ఉద్యోగంలో ప్రాధాన్యత, రక్షణ కోసం చట్టాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని, స్థానిక పాలనలో 50శాతం మహిళలకు రిజర్వేషన్ సౌకర్యం ఉందని, చట్టసభల్లో కూడా రిజర్వేషన్ సౌకర్యం లభించనుందని సునీలత పేర్కొన్నారు. ఈ అవకాశాలన్నింటిని మహిళలు అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని, సంక్షేమఫలాలు పొందాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలు అన్ని అంశాలపట్ల మరింతగా చైతన్యవంతులై రాణించాలని, పాలనలో కూడా స్వయంనిర్ణయాధికారంతో వ్యవహరించాలని సిడిపివో పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తమ వంతుగా తమ పరిధిలోని మహిళలను చైతన్యపరచాలని, ప్రభుత్వంఅందించే సౌకర్యాలు, అమలుచేసే పథకాలు, అమలులోఉన్న రక్షణ చట్టాలు తదితరాల పట్ల అవగాహన పెంపొందించాలని సునీలత సూచించారు. ఈసందర్భంగా ఉత్తమసేవలందిస్తున్న అంగన్‌వాడీ సహాయకులకు సిడిపివో సునీలత ప్రోత్సాహక బహుమతులందజేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సిడిపివో సునీలతను, సూపర్‌వైజర్లను, కార్యాలయ మహిళా సిబ్బందిని, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్ యూనియన్‌ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ తదితరులను శాలువాలు, పుష్పగుచ్చాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎన్.కేశవనారాయణమ్మ, ఎన్.నాగేశ్వరి, విజయలక్ష్మి, కస్తూరి, రమాదేవి, సురేఖ, పద్మావతి, కార్యాలయ సిబ్బంది కరీమా, మహలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాల్లోని సెక్టార్‌లీడర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జనసేన ఆవిర్భావపోస్టర్ల విడుదల



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ ఆవిర్భావసభ,వేడుకలకు సంబంధించిన పోస్టర్లను శనివారం ఆత్మకూరులోని జనసేన కార్యాలయంలో ఆపార్టీ నాయకులు విడుదల చేశారు. ఈనెల14వతేదీన జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పిఠాపురంలో ఆపార్టీ వ్యవస్థాపకఅధ్యక్షుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో జరుగనున్న విషయం తెల్సిందే. అందుకు సంబంధించిన పోస్టర్లను ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆదేశాలతో ఆపార్టీ నియోజకవర్గ, మండల నాయకులు విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. దశాబ్దకాలంగా ఎన్నో పోరాటాలు, ఒడిదుడు కులను అధిగమించి తెలుగుదేశం, బిజెపిల కూటమిగా అధికారం పొందిన అనంతరం ఆవిర్భావసభను పండుగలాగా జరిపేలా నిర్ణయించారన్నారు. పిఠాపురం నియోజక వర్గంలోని చిత్రాడ గ్రామంవద్ద పెద్దఎత్తున జనసేన ఆవిర్భావకార్యక్రమ వేడుకలు జరుగనున్నాయన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంనుండి అత్యధికంగా జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని వారు కోరారు. దశాబ్దకాలంగా పేదల,రైతుల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం, సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన పార్టీ జనసేన అని వారు తెలిపారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపుతో ఆత్మకూరు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ అనేక దీర్ఘకాలిక సమస్యలపై పోరాటాలు, ఆందోళనలను, నిరాహారదీక్షలు, పాదయాత్రలు నిర్వహించారని వారు పేర్కొంటూ ప్రజలపక్షాన నిలిచామని తెలిపారు. పిఠాపురంలోని పార్టీ ఆవిర్భావసభకు అందరూ అధికంగా తరలిరావాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో జనసేన నియోజకవర్గ నాయకుడు జె.పి.ప్రసాద్, బండి అనిల్‌రాయల్, లక్ష్మిశెట్టి మాధవ, పేమల సురేంద్ర, గడ్డం వంశీ, పాటి రాఘవేంద్ర, డబ్బుగొట్టు నాగరాజు, మావిళ్ళ ఆనందరావు, మదన్‌యాదవ్, తోట భాస్కర్, వెంకట్రావు, వెంకటరమణ, ఉదయగిరి రవి, దినేష్‌రాయల్, పొన్నా నారాయణ, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడు వద్ద రోడ్డు ప్రమాదాలు



● రెండు కార్లు ఢీ, అదుపుతప్పి మరొక కారు ● నలుగురికి తీవ్ర గాయాలు, పలువురికి స్వల్ప గాయాలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై మర్రిపాడు సమీపంలో రెండు కార్ల ప్రమాదాలు శనివారం చోటుచేసుకు న్నాయి. ఆ జాతి రహదారిలో మర్రిపాడు సమీ పంలోని బద్వేల్ కు వెళ్లే రహదారిలో గంగుంట వద్ద రెండు కార్లు ఢీకొన్నాయి. దీంతో ఆ కార్లలో ని ప్రయాణికులు స్వల్ప గాయాల పాలయ్యారు. అదేవిధంగా మర్రిపాడు సమీపంలోని పొంగూరు కండ్రిక గ్రామం వద్ద జాతీయ రహదారి పక్కనే ఉన్నటువంటి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని మరొక కారు అదుపుతప్పి ఢీ కొట్టింది. దీంతో ఆ కారులోని నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తుల సహకారంతో 108కు సమాచారం అందించడంతో క్షత గాత్రులను సమీపంలోని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావు సంఘటనా స్థలాలకు చేరుకొని పరిశీలించారు. దీంతోపాటుగా కంటికి వద్ద జరిగిన ప్రమాదాన్ని ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాములు కూడా పరిశీలించారు. ఈ మేరకు మర్రిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మర్రిపాడు సమీపంలో ఈ ప్రమాదాలు జరగడంతో మర్రిపాడు మండల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. అటు తూర్పున ఇటు పడమరన కార్ల ప్రమాదాలు జరగడంతో భయాందోళన చెందకు తప్పలేదు. ఏది ఏమైనాప్పటికీ ప్రాణాపాయం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# స్త్రీ-పురుష సమానత్వంకై పోరాడాలి



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో అఖిలభారత రైతు సంఘం, పిఓడబ్ల్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా పిఓడబ్ల్యు జిల్లా కార్యాలయం నుండి మహిళలు పెద్ద ఎత్తునప్రదర్శనగా బయలుదేరి సైదాపురం పుర వీధుల్లో ర్యాలీగా బయలుదేరి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో యిచ్చిన హామీలు అమలు చేయాలని, శ్రీ పురుష సమానత్వంకు పోరాడాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులను అపాలనీ నినాదాలు చేస్తూ ప్రదర్శనగా బయలు దేరి పిఓ డబ్ల్యు జిల్లా కార్యాలయంలో మార్చి 8వ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా పీఓడబ్ల్యు పిలుపులో బాగంగా సభ జరిగింది. సభకు అధ్యక్షత పి.ఇందిరమ్మ వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకురాలు బి.మమత మాట్లాడుతూ.. మార్చి 8 శ్రామిక మహిళల పోరాట దినం సందర్భంగా స్త్రీ-పురుష సమానత్వంకై పోరాడాలని, ఆధిపత్య పితృస్వామ్య భావజాలాన్ని వ్యతిరేకించాలని, సమాన పనికి - సమాన వేతనంకై ఉద్యమించాలని, కగార్ పేరుతో ఆదివాసీ మహిళలపై జరుగుతున్న మారణకాండను తక్షణమే ఆపాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలుకై ఉద్యమించాలని పీఓడబ్ల్యు పిలుపునిస్తోందన్నారు. స్త్రీ, ఆర్థికంగా రాజకీయంగా సాంఘికంగా సాంస్కృతికంగా అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణించాలని అప్పుడే, స్త్రీ జాతి అభివృద్ధి వైపు ప్రయాణిస్తుందని అన్నారు. కానీ పాలక ప్రభుత్వాలు మహిళలను ఆట బొమ్మల చూస్తున్నారే, తప్ప వారి హక్కులను పూర్తిగా హరిస్తూ పురుష ఆధిపత్య భావజాలంతో స్త్రీ ని వంటింటి కుందేలుగా బంధిస్తున్నారని తన ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను, నర్సుల సమస్యలను, మున్సిపల్ వర్కర్ల సమస్యలను, పాకి పనిచేసే మహిళల సమస్యలను, భవన నిర్మాణ రంగంలోని మహిళల సమస్యలను, ఇతర అన్ని రంగాలలో పనిచేస్తున్న మహిళల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని, అందుకోసం ప్రతి ఒక్క మహిళ పోరాటంలో భాగస్వాములు కావాలన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా, గృహ హింసలకు వ్యతిరేకంగా, వరకట్నపు వేధింపులకు వ్యతిరేకంగా, ఇతర అన్ని రకాల హింసలకు వ్యతిరేకంగా, ఇతర కుల, వర్గ, జెండర్ కు వ్యతిరేకంగా నిత్యం పోరాడాలన్నారు. దశాబ్దాలుగా శ్రామిక మహిళలు పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి మార్చి '8'ని పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యు) పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డిపి పోలయ్య, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కె.రమేష్,అడసన పల్లి నాగమణి, పిఓడబ్ల్యు నాయకురాలు అడసన పల్లినాగమణి, పసపల అనుష, లక్ష్మితులసమ్మ, శ్రావణి, పెంచలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో శనివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి కొడె రమణయ్య మాట్లాడుతూ.. సమాజంలో మహిళల పాత్ర ఎనలేనిదన్నారు. ప్రస్తుతం మహిళలు పురుషులతో సమానంగా రానిస్తుండడం గర్వకారణమన్నారు. అనంతరం మహిళలను సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు వాణి, సువార్తమ్మ, ఏడుకొండలు, దుర్గాప్రసాద్, సుబ్బారెడ్డి, పణిరాజ్, అంగన్వాడీ కార్య కర్తలు ప్రమీలాదేవి, ఆవాజ్ కమిటీ నాయబ్ రసూల్‌లు పాల్గొన్నారు.

## లోక్‌అదాలత్ 2167కేసులు పరిష్కారం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వ హించారు. సీనియర్ సివిల్‌జడ్జి బి.గాయత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజీ మార్గంలో 2167 కేసులు పరిష్కారమయ్యాయి. అందులో సివిల్ కేసులు 14, బ్యాంక్ కేసులు 8, క్రిమినల్ కేసులు 2145 ఉన్నాయి. అందుకు సంబంధించి 37లక్షల20వేల890 రూపాయలు అపరాధరుసుముగా వసూలైంది. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్‌జడ్జి ఎల్.జగదీష్ కుమార్, న్యాయవాదులు, కోర్టు పరిధిలోని పోలీస్‌అధికారులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులో మహిళాదినోత్సవం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు ఆవరణలో శనివారం అంతర్జాతీయ మహిళాదినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సీనియర్ సివిల్‌జడ్జి బి.గాయత్రి ఈసందర్భంగా ప్రసంగించారు. మహిళా దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. మహిళ లకు ప్రభుత్వపరంగా ఉన్న అభివృద్ధి, సంక్షేమ, ప్రోత్సాహక అవకాశాలను ఆమె వివరించారు. అన్నింటిని సద్వినియోగం చేసుకోవాలని, మహిళాదినోత్సవ స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్‌జడ్జి ఎల్.జగదీష్‌కుమార్, బార్‌అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ కూలర్ వితరణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని బిజ్జంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన జిల్లా ఆవాజ్ కమిటీ సీనియర్ నాయకులు ఎస్ఎం బాషా తన తల్లిదండ్రులు షేక్ చినమదార్ సాహెబ్, రంతుబీల జ్ఞాపకార్థం శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తన మిత్రుడు నాయబ్ రసూల్ చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయుడు షేక్ నాయబ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్ఎం బాషాను అభినందించారు.

# మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఉచిత కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి
- స్వయం ఉపాధికి సువర్ణావకాశం
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి




నెల్లూరు, మేజర్‌న్యూస్ : కుట్టు మిషన్ శిక్షణ ద్వారా మహిళలు స్వయంగా ఉపాధి అవకాశాలు పొందడమే కాకుండా పది మందికి ఉపాధి కల్పించాలని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో జరిగిన ఉచిత టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. కుట్టు మిషన్ శిక్షణా కేంద్రానికి హాజరైన మహిళలకు ఆమె మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలకు స్వయం ఉపాధి కల్పించే ప్రయత్నంలో భాగంగా బిసి కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ట్రైనింగ్ సెంటర్ మహిళల జీవనోపాధికి సహాయప డుతుందన్నారు. కుట్టు మిషన్ శిక్షణ సెంటర్‌లో శిక్షణ తీసుకున్నాక స్వంత టైలరింగ్ షాపు మహిళలకు ఆర్థికంగా ముందుకు సాగే అవకాశాలు లభిస్తాయి. మీరంతా వ్యాపారం ప్రారంభించి స్వయం ఉపాధి పొందవచ్చన్నారు. ఈ శిక్షణ కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టైలరింగ్ ద్వారా ప్రతిభను చాటుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. మహిళా సంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం శిక్షణ అనంతరం కుట్టు మిషన్లు కూడా అందచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవితో పాటు పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, కోవూరు సర్పంచ్ యాకసిరి విజయమ్మ, కోవూరు ఎంపిపి తుమ్మల పార్వతి, వేగూరు సర్పంచ్ అమరావతి, టిడిపి నాయకులు ఇంతా మల్లారెడ్డి, జెట్టి మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పార్టీల ఆత్మీయ సమావేశ ఏర్పాట్లు పరిశీలన



కందుకూరు, మేజర్‌న్యూస్ : ఆదివారం ఉదయం 10 గంటలకు గుడ్లూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జరగనున్న కూటమి పార్టీలు ఆత్మీయ సమావేశం ఏర్పాట్లను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగే శ్వరరావు శనివారం ఉదయం పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9నెలలు అవు తున్న సందర్భంగా గుడ్లూరు మండలంలో నియోజకవర్గ స్థాయిలో కూటమి పార్టీ నాయకుల కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించబ డుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొంటున్నారని తెలిపారు. అదేవిధంగా పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలోని సుమారు 150 మంది వికలాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. కావున నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, మేకల మాల్యాద్రి, మద్దసాని కృష్ణ, రావూరి వేణు, చిత్తారి మల్లికార్జున, మేకపోతుల రాఘవులు, జొన్నలగడ్డ రమణమ్మ, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ జిల్లా కార్యాలయంలో మహిళా దినోత్సవం

**హాజరైన వైసీపీ సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి**



నెల్లూరు, మేజర్‌న్యూస్ : నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలకు వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్దన్ రెడ్డితో కలిసి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయా రంగాల్లో రాణిస్తున్న మహిళలను సత్కరించి వారికి నేతలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో మహిళల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తుండడం అభినందనీయమని తెలిపారు.ఒకప్పుడు మహిళ ఏ రంగంలో రాణించాలన్న పురుషుడు పాత్ర కొంత అవసరం ఉండేదని నేడు అలా కాకుండా మహిళలే ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతూ విజయాలను సొంతం చేసుకుంటూ తమకు తిరుగు లేదని చాటుకుంటున్నారని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళల ఆకాంక్షలకు అనుగుణంగా వారి నిర్ణయాలను గౌరవిస్తూ మహిళలను ప్రగతి పథంలో నిలిపే పార్టీ అని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా అందుకు అనుగుణంగా మహిళలకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్న తక్షణమే పరిష్కరించాలన్న దృక్పథం కలవారని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అనేక పథకాలు తీసుకువచ్చారన్నారు. అందులో భాగంగా ఆసరా, చేయూత, కాపు నేస్తం వంటి పథకాలతో మహిళలు ఆర్థికంగా పురోగతి సాధించేందుకు అవకాశం కల్పించారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో కూడా మహిళలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకొని మహిళా పక్షపాతి ప్రభుత్వాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

## మాతృమూర్తులకు శుభాకాంక్షలు తెలిపిన కొండ్రెడ్డి



నెల్లూరు, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా పరిషత్తు కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పాల్గొని మహిళా మూర్తులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మగారికి పుష్పగుచ్ఛం అందించి, జిల్లా పరిషత్ ఉద్యోగినులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# చిక్కీలు.. చెత్తపాలు



ఉదయగిరి, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు అందించాల్సిన వేరుశనగ చిక్కీలు చెత్తకుప్పలో పడేయడంతో కుక్కలు రోడ్డుపైకి తీసుకొచ్చిన సంఘటన శని వారం మండలంలోని గుడి నరవ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు. ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు సోమ, బుధ, శుక్రవారాల్లో వేరుశనగ చిక్కీలు అందజేస్తారు. అయితే అవి ఏ పాఠశాలకు చెందినవో తెలియదు. విద్యార్థులకు ఇవ్వకుండా కాలంచెల్లడంతో వాటిని చెత్తపాలు చేశారు. వాటిని కుక్కలు గుడినరవ గ్రామ ప్రధాన రోడ్డు వద్ద గల ఓ ఇంటి సమీపంలోని చెత్తకుప్పలో పడేశాయి. అందులో కాలంచెల్లిన సుమారు 50 చిక్కీల ప్యాకెట్లు ఉండడాన్ని గ్రామస్తులు గుర్తించారు. ఈ విషయమై ఎంఈవో షేక్ మస్తాన్వలిని వివరణ కోరగా అవి ఎక్కడివో, ఎందుకు పడేశారో వివరాలు తెలుసుకొంటానన్నారు.

**జిల్లా బెస్ట్ ఉమెన్ మేనేజర్ అవార్డు అందుకున్న**

## రాపూరు డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ముని చందన

- మునిచందనకు అభినందనలు వెల్లువ



రాపూరు, మేజర్‌న్యూస్ : రాపూరులోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో మేనేజర్‌గా పనిచేస్తున్న బి.ముని చందన జిల్లా బెస్ట్ ఉమెన్ మేనేజర్ అవార్డుకు ఎంపికయ్యారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం నెల్లూరులోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ఈ అవార్డు నందుకున్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో శ్రీనివాసరావు, సహకార బ్యాంకు ఉన్నతాధికారులు చేతుల మీదుగా ఆమె ఈ అవార్డు అందుకున్నారు. ముని చందన వెంకటగిరి సహకార బ్యాంకులో స్టాఫ్ అసిస్టెంట్‌గా చేరి తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించింది. వృత్తి పట్ల అంకితభావం, కృషి పట్టుదలతో ఆమె అంచలంచెలుగా ఎదిగి అక్కడే అసిస్టెంట్ మేనేజర్‌గా కొంతకాలం పనిచేసింది. ప్రస్తుతం రాపూరు కేంద్ర సహకార బ్యాంక్‌లో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. నష్టాల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న రాపూరు బ్యాంకును ఆమె అహర్నిశలు కష్టపడి లాభాల బాటలోకి తీసుకొచ్చింది. ఆమె ప్రతిభను, సేవలను గుర్తించి ఆమెను బెస్ట్ ఉమెన్ మేనేజర్ అవార్డుకు ఎంపిక చేశారు. అవార్డు అందుకున్న అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఈ అవార్డు తనలో బాధ్యతలను మరింతగా పెంచిందని పేర్కొన్నారు. తనను అవార్డుకు ఎంపిక చేసిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈఓ శ్రీనివాసరావుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు అందుకున్న ముని చందనను జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఉద్యోగులు, ఖాతాదారులు ఆమె ను అభినందించారు.

# మహిళాభివృద్ధికి మంచి అవకాశాలు : డీఎస్పీ




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మహిళాభివృద్ధికి, మహిళా సంక్షేమానికి, మహిళా రక్షణకు అనేక పథకాలు, చట్టాలు ఉన్నాయని, అందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు డీఎస్పీ కె.వేణుగోపాల్ కోరారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ డిపోమేనేజర్ కరిమున్నీసాబేగమ్, స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ అస్మా, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కామేశ్వరిలను డీఎస్పీ వేణుగోపాల్, సీఐ జి.గంగాధర్‌ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా డిఎస్పి వేణుగోపాల్ ప్రసంగిస్తూ మహిళలకు అవకాశాలు బాగా పెరిగాయని, చేరువలో ఉన్నాయని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని, అన్నిరంగాల్లో మరింతగా రాణించాలని ఆయన కోరారు. విద్యకు అధికప్రాధాన్యతనిచ్చి ఉజ్వల భవిష్యత్తు పొందాలన్నారు. ఏదేని ఇబ్బందులు ఎదురైతే చట్టాల ద్వారా రక్షణ, న్యాయం పొందాలని కూడా ఆయన సూచించారు. మహిళలచేత కేక్‌ను కట్‌చేయించి అందరికీ పంచి పెట్టారు. మహిళా పోలీస్ సిబ్బందిని సన్మానించి బహుమతులందజేశారు. విద్యార్థినిలకు ఇటీవల నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతీ ప్రధానం గావించారు. విద్యార్థినిలచే పలు సాంస్కృతి ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మకూరు, సంగం సిఐలు గంగాధర్, వేమారెడ్డి, ఎస్ఐలు షేక్ జిలానీ, ఎస్.సాయిప్రసాద్, కె.శ్రీనివాసులురెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ లీడర్‌కు ఘనసన్మానం




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ఐసిడిఎస్ పరిధిలోని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధను అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా అధికారులు, యూనియన్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. స్థానిక ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత ఆధ్వర్యంలో సూపర్‌వైజర్లు, యూనియన్ లీడర్లు రాధను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి యూనియన్ నాయకురాలుగా అత్యంత సమర్ధవంతంగా నిర్వహిస్తున్న మహిళగా అభినందించారు. గృహిణిగా, అంగన్‌వాడీ కార్యకర్తగా, యూనియన్ నాయకురాలుగా ఆమె పోషిస్తున్న పాత్రలు అమోఘమని వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎన్.కేశవనారాయణమ్మ, ఎన్.నాగేశ్వరి, విజయలక్ష్మి, కస్తూరి, రమాదేవి, సురేఖ, పద్మావతి, కార్యాలయ సిబ్బంది కరీమా, మహలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాల్లోని సెక్టార్‌లీడర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో 53వ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరపురం విజయ పాలడైరీ ఎదురుగా స్థానిక మహిళలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక రంగాలలో ఉన్న మహిళలను పిలిచి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఐద్వా నెల్లూరు నగర అధ్యక్ష,కార్యదర్శులు ఎన్వి సుబ్బమ్మ, కత్తి పద్మ మాట్లాడుతూ మహిళలపై లైంగిక వేధింపులు, దాడులు నిత్య కృత్యంగా జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వాలు ప్రకటనలకు ప్రచార ఆర్భాటాలకు పరిమితమయ్యాయి తప్ప ఆచరణ శూన్యమైని అన్నారు. పురుషులతో సమానంగా ప్రతి రంగంలో మహిళ పై చేయి సాధిస్తున్న నేటికీ సమాజంలో మహిళను చిన్నచూపు చూసే పరిస్థితి కొనసాగుతున్నదని అన్నారు. పని ప్రదేశాలలో వేధింపులు, గృహహింస ఈ కాలంలో తీవ్రతరమైనదని అన్నారు. నూతన మద్యం పాలసీ పేరుతో మద్యాన్ని ఏరులై పాలించడం వల్ల ఈ పరిస్థితి మరింత జటిలమైనదని అన్నారు. మహిళల సాధికారత చిత్తశుద్ధితో ప్రభుత్వాలు చేపడితే మహిళల అభివృద్ధి మరింత జరిగేందుకు అవకాశం ఉన్నదని అన్నారు. మహిళలకు వేతనాలు అన్ని రంగాలలో అత్యంత వివక్ష పూరితంగా అమలవుతున్నాయని అన్నారు. మహిళలందరూ సంఘటితంగా ముందుకు వచ్చి సమస్యల పరిష్కారానికి పోరాడాల్సిన పరిస్థితి ఉన్నదని తెలిపారు. నెల్లూరు జిల్లా అక్షరాస్యత సారా ఉద్యమంలో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రానికి స్ఫూర్తిగా నిలిచినదని తెలిపారు. రాబోయే రోజుల్లో మహిళా సమస్యల పరిష్కారం కోసం జరిగే ఉద్యమాలలో అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ఉద్యోగులు, అసంఘటిత రంగ కార్మికులు, పొదుపు మహిళలు రంగాలలో ఉన్న అనేకమంది మహిళలు పాల్గొని ప్రసంగించారు. స్థానిక ఐద్వా నాయకులు షేక్ మహమ్మద, ఎన్.మంజుల షకీలా, భార్గవి, లక్ష్మి, విజయలక్ష్మి, షబ్బీర, ఖాదరమ్మ, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన విడవలూరులో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ కార్తీక్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఈ కేంద్రాల ద్వారా పుట్టుకు 1970 రూపాయలు మద్దతు ధరను ప్రకటించడం జరిగిందని తెలిపారు. అలాగే కేంద్రాల ద్వారా రైతులకు గోతములను అందించడంతోపాటు రవాణా చేసే లారీలను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. రైతులు వరి కోతలు కోసే మూడు రోజులు ముందు సంబంధిత వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు దృష్టికి తీసుకెళ్తే గోతములను సిద్ధం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేదురుమల్లిని కలిసిన నాయకులు, కార్యకర్తలు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు వాకాడులోని నేదురుమల్లి నివాసంలో వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని వైఎస్ఆర్సిపి పటిష్టత కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు ప్రాధాన్యం ఉంటుందని వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఇటీవల నియమింపబడిన వెంకటగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు బి.దయాకర్‌రెడ్డి (తురుమెర్ల), రైతు విభాగం అధ్యక్షులు కె.సుబ్బారెడ్డి (చాగణం) వాకాడులోని నెదురుమల్లి నివాసంలో రామ్‌కుమార్‌రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ పదవులు పొందినవారు రెట్టింపు ఉత్సాహంతో మరింత కష్టపడి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీని తిరుగులేని శక్తిగా మార్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైదాపురం మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్పేట పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఏ.సైదులు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండలంలోని సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళా పోలీసులను స్టేషన్లో పనిచేస్తున్న మహిళ పోలీసులను శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఏ.సైదులు మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలో మహిళలు ప్రతి రంగంలోనూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు భాస్కర్ రెడ్డి విక్రమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మకూరు తెలుగుమహిళలకు ఘనసన్మానాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన తెలుగుమహిళలను అంతర్జాతీయమహిళాదినోత్సవం సందర్భంగా శనివారం పార్టీ అధినేతలు ఘనంగా సన్మానించారు. ఆత్మకూరుకు చెందిన రాష్ట్ర తెలుగుమహిళ పులిమి శైలజారెడ్డిని, నియోజకవర్గంలోని మర్రిపాడు మండలం పొంగూరుకు చెందిన పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం ఐసిడిఎస్ విభాగం కన్వీనర్ మూరంరెడ్డి స్వాతిరెడ్డిని జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. మహిళానాయకులుగా శైలజారెడ్డి, స్వాతిరెడ్డిలు ప్రజలకు అందిస్తున్న సేవలను నేతలు కొనియాడారు. ఈకార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, పలువురు జిల్లా తెలుగుదేశం మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.